# వాస్తవం

డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

శుక్రవారం 27.03.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## నేడు అన్ని రాష్ట్రాల సీఎంలతో ప్రధాని సమావేశం



**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాలు, యూటీల ముఖ్యమంత్రులతో సమావేశం కానున్నారు. సాయంత్రం 6. 30 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ దారా ఆయన పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, తద్వారా భారత్‌పై దాని ప్రభావం, ముఖ్యంగా ఎల్పీజీ, చమురు సరఫరా కొరతకు సంబంధించిన అంశాలపై సీఎంలతో చర్చిస్తారు. ముఖ్యంగా వీటి సరఫరాలో కొరత కారణంగా రాబోయే రోజుల్లో ఎదురయ్యే గడ్డు పరిస్థితులపై, సన్నద్ధతా చర్యలపై ఈ సమావేశం దృష్టిపెడుతుంది. అంతేకాక సప్లయి చైన్స్, ఎనర్జీ భద్రత, విదేశాల్లో ఉంటున్న భారతీయల భద్రత తదితర అంశాలను కూడా ఇందులో చర్చిస్తారు. కాగా, కోడ్ ఆఫ్ కండక్ట్ కారణంగా ప్రస్తుతం ఎన్నికలు జరుగనున్న ఐదు రాష్ట్రాలు ఈ సమావేశంలో పాల్గొనవు. అయితే ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో క్యాబినెట్ సెక్రటేరియేట్ సమావేశమై తగు సూచనలు, ఆదేశాలను అందజేస్తుంది.

# క్రైంనగర్ పోలీస్?


## చట్టాన్ని కాపాడాల్సిన ఖాకీలే ఉల్లంఘన

- స్మార్ట్ పోలీస్ అంటూ ప్రభుత్వాల ప్రయత్నాలు
- నీరుగారుస్తున్న కొందరు అధికారులు
- కరీంనగర్‌లో ఓ స్టేషన్‌లో దారుణం
- మైనర్లని పోలీస్ స్టేషన్‌లో రోజంతా కూర్చోబెట్టిన వైనం
- జువైనల్ జస్టిస్ యాక్ట్‌కి తూట్లు
- చైల్డ్ వెల్ఫేర్ శాఖకు అందిన ఫిర్యాదులు?
- చర్యలుంటాయా? వదిలేస్తారా?

నేరాలను అరికట్టి సమాజాన్ని సత్ప్రవర్తనవైపు మళ్ళించి నేరరహిత సమాజమే లక్ష్యంగా ప్రభుత్వాలు,పోలీస్ శాఖ తీవ్రంగా ప్రయత్నిస్తోంది.ఈ క్రమంలో స్మార్ట్ పోలీసింగ్ అనే విధానాన్ని తీసుకువచ్చి ఫిర్యాదుదారులతో మర్యాదగా మసలుకోవాలని పోలీస్‌శాఖ చర్యలను తీసుకుంటోంది.నిందితులంతా నేరస్తులు కాదనే విషయాన్ని గమనంలోకి తీసుకుని చట్టబద్దంగా విచారణ చేసి బాధితులకు న్యాయం చేయడంలో అనేక సంస్కరణలను తీసుకొస్తున్నారు.అయితే ప్రభుత్వాలు,పోలీస్ ఉన్నతాధికారులు ఎన్ని సంస్కరణలు చేసినా కొందరు అధికారుల మూలంగా పోలీస్‌శాఖకు చెడ్డపేరు వస్తోంది.చట్టాలను అమలు చేయాల్సిన అధికారులే చట్టాలకు తూట్లు పొడుస్తున్న ఘటనలు నిత్యం ఎక్కడో ఓ చోట జరుగుతూనే ఉంటాయి. ఇలాంటి ఘటనల్లో తాజాగా కరీంనగర్ పట్టణంలోని ఓ పోలీస్ స్టేషన్‌లో చట్టవిరుద్ధ కార్యక్రమానికి అక్కడి స్టేషన్ హౌజ్ అధికారులు పాల్పడ్డట్లుగా సమాచారం.

బాలలను తీవ్ర మానసిక క్షోభకు గురిచేయడం అనేది వారి హక్కులకు భంగం కల్గించడంతోపాటు వారి భవిష్యత్‌ని నాశనం చేసేదే.నేరం చేశారా? లేదా అన్న విషయం తర్వాత..నేర నిరూపణ పేరుతో విచారణ పేరుతో చట్టాలను కాపాడాల్సిన స్టేషన్ హౌజ్ అధికారులే ఇలా చట్టాన్ని నిర్భయంగా,నిర్లజ్జగా ఉల్లంఘించడం పూర్తిగా శిక్షార్హమైనదే.

2లో..



# బోధనాస్పత్రులు అధికారుల చేతికి..

- ఇందుకు ప్రత్యేకంగా ఓ విభాగం ఏర్పాటు
- డాక్టర్లకు కేవలం చికిత్సలు, రోగుల బాధ్యతే
- టీచింగ్ కాలేజీలకూ ఆరోగ్యశ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్
- అక్కడి ప్రొఫెసర్లు సర్జరీలు చేస్తే ఇన్సెంటివ్‌లు
- విద్య, వైద్యానికి ఒక్క రూపాయి కూడా కోత పెట్టం
- శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




2లో..

ప్రభుత్వ ఆస్పత్రులు, వాటి అనుబంధ వైద్య కళాశాలల నిర్వహణ బాధ్యతను గ్రూప్-1, 2 అధికారులకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు శాసనసభలో గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు.

# రెండు లక్షల ఉద్యోగాలు ఏవి?

- 16,978 ఉద్యోగాలు ఇచ్చినట్టు అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వం ఒప్పుకున్నది
- ఉద్యోగులకు ఐదు డీఏలు పెండింగ్
- కోర్టుకు వెళ్తేనే రిటైర్డ్ బెనిఫిట్స్ ఇస్తరా?
- పోలీసుల సంక్షేమంపై చిత్తశుద్ధి లేదు
- అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీసిన మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు



**హైదరాబాద్, మార్చి 26 :**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీని ఎప్పుడు అమలు చేస్తారని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటివరకు 16,978 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చినట్టు ప్రభుత్వమే అసెంబ్లీ సాక్షిగా వెల్లడించిందన్నారు. గురువారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులతోపాటు, నిరుద్యోగులను కూడా మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోగా పెండింగ్ డీఏ లు, బకాయిలు క్లియర్ చేస్తామని, ఉద్యోగులకు పీఆర్సీ ఇస్తామని మ్యానిఫెస్టోలో పొందుపరిచినట్టు గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 28 నెలలు పూర్తయిందని, ఇప్పటికీ అమలు చేయలేదని మండిపడ్డారు. తాజాగా పీఆర్సీ కమిషన్ గడువు పెంచడం ద్వారా మరో మూడేండ్లు ఉద్యోగులకు పీఆర్సీ ఇవ్వలేమని ప్రభుత్వం తేల్చేసిందని చెప్పారు. ఇది ఉద్యోగులకు నమ్మక ద్రోహం కాదా? అని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 42శాతం ఫిట్‌మెంట్ ఇచ్చిందని గుర్తు చేశారు. రెండో పీఆర్సీ కమిషన్ ఏడున్నర శాతమే ఇవ్వాలని సూచించినా, నాటి సీఎం కేసీఆర్ 30శాతం ఫిట్‌మెంట్ ఇచ్చారని వెల్లడించారు. మొత్తంగా ఉద్యోగులకు బీఆర్ఎస్ ప్రభుత్వం 72శాతం ఫిట్‌మెంట్ ఇచ్చిందన్నారు. అదనంగా తెలంగాణ ఉద్యమ ఇంక్రిమెంట్ ఇచ్చినట్టు తెలిపారు. పీఆర్సీ కమిషన్ నివేదిక రాకముందే 5శాతం ఐఆర్ ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. 600 మంది రిటైర్డ్ ఉద్యోగులు తమ బెనిఫిట్స్ కోసం హైకోర్టును ఆశ్రయించగా, ఏప్రిల్ 9వ తేదీలోగా ఇవ్వాలని కోర్టు ఆదేశించినట్టు గుర్తు చేశారు. మరి మిగతా ఉద్యోగులు కూడా కోర్టును ఆశ్రయిస్తేనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తారా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రిటైర్డ్ ఉద్యోగులందరికీ తక్షణమే పెన్షన్ బెనిఫిట్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసి, ఓపీఎస్ పెన్షన్ తెస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు రూ. వెయ్యి కోట్ల కాంట్రిబ్యూషన్‌ను సైతం చెల్లించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చనిపోయిన సీపీఎస్ ఉద్యోగులకు గ్రాట్యుటీ, కారుణ్య నియామకాలు ఇవ్వడంలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఐఏఎస్, ఐపీఎస్‌లను బదిలీ చేస్తున్నదని, ఇక శాఖపై అధికారులకు పట్టు ఎలా వస్తుందని హరీశ్ రావు ప్రశ్నించారు. విద్యుత్ శాఖలో ఐదుగురు, సింగరేణి సీఎండీగా నలుగురు, జీహెచ్ఎంసీ కమిషనర్లుగా నలుగురు, ఐఅండ్‌పీఆర్‌లో నలుగురు, పాఠశాల విద్యాశాఖలో నలుగురు కమిషనర్లు, ఆరోగ్యశ్రీలో 8 మంది సీఈవోలు మారారన్నారు. మున్సిపల్ శాఖలో ఐదుగురు, ఐటీలో ముగ్గురు, మైనింగ్‌లో ఆరుగురు, ఎన్‌హెచ్ఎంలో ముగ్గురు మారినట్టు తెలిపారు. ఇలా 140 మంది ఐఏఎస్‌లను మార్చారని వెల్లడించారు.

## ఆలస్యం కాకముందే

# త్వరగా తేల్చండి



- ఒప్పందంపై ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక
- అమెరికాతో ప్రత్యక్ష చర్చల ప్రసక్తి లేదు
- ఒప్పంద ప్రతిపాదనలపై ఇరాన్

**న్యూఢిల్లీ:** పశ్చిమాసియా యుద్ధంలో కాల్పుల విరమణపై ఇప్పట్లో ఒప్పందం కుదిరే అవకాశం కనపడడం లేదు. ఇరాన్‌తో మధ్యవర్తులు చర్చిస్తున్నారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించగా అటువంటిదేమీ లేదంటూ ఇరాన్ తేల్చేసింది. తాజాగా, గురువారం ట్రంప్ మరోసారి ఇరాన్‌కు హెచ్చరికలు జారీచేశారు. తాను అందజేసిన శాంతి ప్రతిపాదనలను తీవ్రంగా పట్టించుకోవాలని ట్రంప్ గురువారం హెచ్చరించారు. ఇరాన్‌ను నాసిరకం యోధులు, గొప్ప సంధానకర్తలుగా అభివర్ణిస్తూ చర్చల కోసం ఇరానే వేడుకుం టున్నదని ట్రంప్ చెప్పారు. ఇరాన్‌తో యుద్ధంలోకి ప్రవేశించిన తర్వాత మొదటిసారి క్యాబినెట్ సమావేశంలో పాల్గొనడానికి ముందు విలేకరులతో ట్రంప్ మాట్లాడుతూ యుద్ధానికి దౌత్యపరమైన పరిష్కారం కోసం తపిస్తున్నది ఇరానే తప్ప అమెరికా కాదని చెప్పారు. టెహ్రాన్ నుంచే ఒత్తిడి వస్తున్నదని ఆయన వ్యాఖ్యానించారు. ఒప్పందం చేసుకునేది వాళ్లే(ఇరాన్) తప్ప నేనుకాదు అని ఆయన చెప్పారు. కాగా, ఇరానియన్ సంధానకర్తలు చాలా భిన్నంగా, విచిత్రంగా ఉన్నారు. సైనిక పరంగా పూర్తిగా నాశనమై మళ్లీ పుంజుకునే అవకాశం లేని కారణంగా వారు ఒక ఒప్పందం కోసం మమల్ని వేడుకోవాలి. అయినప్పటికీ వారు కేవలం మా ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని బహిరంగంగా చెబుతున్నారు. అది తప్పు అంటూ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఆలస్యం కాకముందే వాళ్లు త్వరగా మేల్కొనాలి. ఎందుకంటే ఒకసారి అలా జరిగితే వెనక్కి తిరిగి చూసే ప్రసక్తే లేదు. దాని పర్యవసానం మాత్రం బాగుండదు అంటూ ఇరాన్‌ని ఆయన హెచ్చరించారు. అయితే అమెరికాతో ప్రత్యక్ష చర్చలు జరిపే ప్రసక్తి లేదని ఇరాన్ స్పష్టం చేసింది. మిలిటరీ స్థావరాల నుంచి అమెరికా సైనికులు పారిపోతున్నారని, గల్ఫ్ దేశాల్లోని హోటల్స్, కార్యాలయాల్లో దాక్కుంటున్నారని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి అన్నారు. 'యుద్ధం మొదలైనప్పటి నుంచి అమెరికా సైనికులు జీసీసీ (గల్ఫ్ దేశాల కూటమి) దేశాల్లో పౌరులను మానవ కవచాలుగా వాడుకుంటున్నారు. వినియోగదారులకు ప్రమా దం కలుగుతుందని మిలిటరీ ఆఫీసర్లకు అమెరికా హోటళ్లు బుకింగ్‌లు నిరాకరిస్తున్నాయి. జీసీసీ హోటల్స్ కూడా అలాగే వ్యవహరించాలి' అని అన్నారు.

# క్రైంనగర్ పోలీస్?

## చట్టాన్ని కాపాడాల్సిన ఖాకీలే ఉల్లంఘన

- స్మార్ట్ పోలీస్ అంటూ ప్రభుత్వాల ప్రయత్నాలు
- నీరుగారుస్తున్న కొందరు అధికారులు
- కరీంనగర్‌లో ఓ స్టేషన్‌లో దారుణం
- మైనర్లని పోలీస్ స్టేషన్‌లో రోజంతా కూర్చోబెట్టిన వైనం
- జువైనల్ జస్టిస్ యాక్ట్‌కి తూట్లు
- చైల్డ్ వెల్ఫేర్ శాఖకు అందిన ఫిర్యాదులు?
- చర్యలుంటాయా? వదిలేస్తారా?

**నేరాలను అరికట్టి సమాజాన్ని సత్ప్రవర్తనవైపు మళ్ళించి నేరరహిత సమాజమే లక్ష్యంగా ప్రభుత్వాలు,పోలీస్ శాఖ తీవ్రంగా ప్రయత్నిస్తోంది.ఈ క్రమంలో స్మార్ట్ పోలీసింగ్ అనే విధానాన్ని తీసుకువచ్చి ఫిర్యాదుదారులతో మర్యాదగా మసలుకోవాలని పోలీస్‌శాఖ చర్యలను తీసుకుంటోంది.నిందితులంతా నేరస్తులు కాదనే విషయాన్ని గమనంలోకి తీసుకుని చట్టబద్ధంగా విచారణ చేసి బాధితులకు న్యాయం చేయడంలో అనేక సంస్కరణలను తీసుకొస్తున్నారు.అయితే ప్రభుత్వాలు,పోలీస్ ఉన్నతాధికారులు ఎన్ని సంస్కరణలు చేసినా కొందరు అధికారుల మూలంగా పోలీస్‌శాఖకు చెడ్డపేరు వస్తోంది.చట్టాలను అమలు చేయాల్సిన అధికారులే చట్టాలకు తూట్లు పొడుస్తున్న ఘటనలు నిత్యం ఎక్కడో ఓ చోట జరుగుతూనే ఉంటాయి. ఇలాంటి ఘటనల్లో తాజాగా కరీంనగర్ పట్టణంలోని ఓ పోలీస్ స్టేషన్‌లో చట్టవిరుద్ధ కార్యక్రమానికి అక్కడి స్టేషన్ హౌజ్ అధికారులు పాల్పడ్డట్లుగా సమాచారం.**

**బాలలను తీవ్ర మానసిక క్షోభకు గురిచేయడం అనేది వారి హక్కులకు భంగం కల్గించడంతోపాటు వారి భవిష్యత్‌ని నాశనం చేసేదే.నేరం చేశారా? లేదా అన్న విషయం తర్వాత..నేర నిరూపణ పేరుతో విచారణ పేరుతో చట్టాలను కాపాడాల్సిన స్టేషన్ హౌజ్ అధికారులే ఇలా చట్టాన్ని నిర్భయంగా,నిర్లజ్జగా ఉల్లంఘించడం పూర్తిగా శిక్షార్హమైనదే.**



**నేరాలను** అరికట్టి సమాజాన్ని సత్ప్రవర్తనవైపు మళ్ళించి నేరరహిత సమాజమే లక్ష్యంగా ప్రభుత్వాలు,పోలీస్ శాఖ తీవ్రంగా ప్రయత్నిస్తోంది.ఈ క్రమంలో స్మార్ట్ పోలీసింగ్ అనే విధానాన్ని తీసుకువచ్చి ఫిర్యాదుదారులతో మర్యాదగా మసలుకోవాలని పోలీస్‌శాఖ చర్యలను తీసుకుంటోంది.నిందితులంతా నేరస్తులు కాదనే విషయాన్ని గమనంలోకి తీసుకుని చట్టబద్ధంగా విచారణ చేసి బాధితులకు న్యాయం చేయడంలో అనేక సంస్కరణలను తీసుకొస్తున్నారు.అయితే ప్రభుత్వాలు,పోలీస్ ఉన్నతాధికారులు ఎన్ని సంస్కరణలు చేసినా కొందరు అధికారుల మూలంగా పోలీస్‌శాఖకు చెడ్డపేరు వస్తోంది.చట్టాలను అమలు చేయాల్సిన అధికారులే చట్టాలకు తూట్లు పొడుస్తున్న ఘటనలు నిత్యం ఎక్కడో ఓ చోట జరుగుతూనే ఉంటాయి. ఇలాంటి ఘటనల్లో తాజాగా కరీంనగర్ పట్టణంలోని ఓ పోలీస్ స్టేషన్‌లో చట్టవిరుద్ధ కార్యక్రమానికి అక్కడి స్టేషన్ హౌజ్ అధికారులు పాల్పడ్డట్లుగా సమాచారం.

పట్టణంలో ఓ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ముగ్గురు బాలలను ఏదో నేరం చేశారంటూ పోలీస్ జీపులో కరుడుగట్టిన నేరస్తులను తీసుకొచ్చినట్లుగా తీసుకొచ్చి ఒకటిన్నర రోజుల పాటు స్టేషన్‌లో నిందితుల పక్కనే కూర్చుండబెట్టిన విషయం కలకలం రేపుతోంది. ఏదైనా మైనర్లు నేరం చేసినట్లుగా ఫిర్యాదులు అందే పక్షంలో మొదటగా జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి సమాచారం ఇవ్వాలి.పిల్లల వివరాలను, పేర్లను గోప్యంగా ఉంచాలని,అనంతరం బాలల తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి అనంతరం బాలలను బయట ప్రపంచానికి తెలియకుండా విచారించాలని జువైనల్ జస్టిస్ చట్టం చెబుతోంది. ఇక్కడ అలాంటి చట్టం ప్రకారం నడుచుకున్న దాఖలాలు ఏవీ లేవు. అయితే నేరం చేశారనే కారణంతో విచారణ పేరుతో నేరుగా పోలీస్ స్టేషన్‌కి పిల్లలను పిలిపించి ఒకటిన్నర రోజుల పాటు స్టేషన్‌లో బందించడం దారుణమే.ఈ ఘటనకు సాక్ష్యం సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఉన్న సీసీ కెమెరాల తోపాటు సిబ్బంది అంతా సాక్ష్యాలుగా ఉన్నాయి.ఈ విషయంపై సమాచారం అందిన కొంతమంది పోలీసులను ఆరా తీయగా ఖాకీ పెద్ద సార్లకు మరింత కోపం పెరిగింది.మమ్మల్నే నిబంధనలు అడుగుతారా? మేం కూడా నిబంధనలు అంటే ఏంటో చూపిస్తామంటూ ఖాకీ పొగరును బాధితుల తల్లిదండ్రులపై చూపెట్టడం దౌర్భాగ్యం. నేరం చేశారా లేదా? అన్నది తర్వాత సంగతి.ఒకవేళ పిల్లలు నేరం చేసిన పక్షంలో నేరం తీవ్రత ఎంత? సరిదిద్దుకునే నేరమేనా? కౌన్సిలింగ్‌తో పిల్లల్లో ఆ తప్పును మరలా పునరావృతం కాకుండా చూడవచ్చా? ఒకవేళ పిల్లలను పోలీస్ స్టేషన్‌లో నిందితులుగా అందరి సమక్షంలో కూర్చుండబెడితే వారి భవిష్యత్ ఏం అవుతుంది? నేర ప్రవృత్తిని మార్చి సత్ప్రవర్తన కల పౌరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వాలు చట్టాల్లో బాలల పేర్లు కూడా బయట ప్రపంచానికి తెలియరాదనే నిబంధనలు రూపొందించింది.

అయితే నేరం ఇంకా నిరూపణ కాకమునుపే బాలలను విచారణ పేరిట నిందితులుగా చేసిన దారుణమైన ఘటన కరీంనగర్ పట్టణంలో చోటుచేసుకోవడం విచారకరం.ఇలాంటి ఘటన జరిగినప్పుడు అవగాహన ఉన్న ఉన్నతాధికారులైనా వెంటనే తప్పుని సరిదిద్దుకోవాల్సిందిపోయి ఇంకా ఖాకీ కాఠిన్యాన్ని చూపెట్టడం మరింత బాధాకరం.ఈ విషయంపై ఇప్పటికే రాష్ట్ర బాలల సంరక్షణ శాఖకు,జిల్లా బాలల సంరక్షణ శాఖకు ఫిర్యాదులు అందినట్లుగా సమాచారం.బాలలను తీవ్ర మానసిక క్షోభకు గురిచేయడం అనేది వారి హక్కులకు భంగం కల్గించడంతోపాటు వారి భవిష్యత్‌ని నాశనం చేసేదే.నేరం చేశారా? లేదా అన్న విషయం తర్వాత..నేర నిరూపణ పేరుతో విచారణ పేరుతో చట్టాలను కాపాడాల్సిన స్టేషన్ హౌజ్ అధికారులే ఇలా చట్టాన్ని నిర్భయంగా, నిర్లజ్జగా ఉల్లంఘించడం పూర్తిగా శిక్షార్హమైనదే. వెంటనే ప్రభుత్వ పెద్దలు,ఉన్నతాధికారుల పిల్లలను పోలీస్ స్టేషన్‌లో నేరస్తుల మాదిరిగా ఉంచడంపై సంబంధిత అధికారులను విచారించి వెంటనే ఉద్యోగం నుంచి తొలగించి పోలీసులపై ప్రజల్లో నమ్మకాన్ని నిలబెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఈ ఘటనలో సంబంధిత పోలీస్ స్టేషన్ సీసీ కెమెరాలు,స్టేషన్ సిబ్బందే బలమైన సాక్ష్యాలు.నేర రహిత సమాజం కోసం ప్రతీ చోటా సీసీ కెమెరాలను అమర్చుతున్న పోలీసులు తమ పోలీస్ స్టేషన్‌లో జరిగిన చట్ట ఉల్లంఘనపై వెంటనే సీసీ కెమెరాలను చెక్‌చేస్తే అన్ని విషయాలు బయటకొస్తాయి.మరి ఆ దిశగా పోలీసు శాఖ,ప్రభుత్వ పెద్దలు చర్యలు తీసుకుంటారా? లేక ఎప్పటిమాదిరిగానే బాధితుల మీదనే ఉల్టా కేసులతో వేధిస్తారా? అన్నది ఈ కేసులో మరోమారు తేలిపోతుంది.

.............

**మానసాని కృష్ణా రెడ్డి**
**సీనియర్ జర్నలిస్ట్**
**9618616110**

# బోధనాస్పత్రులు అధికారుల చేతికి..

**ఇందుకు ప్రత్యేకంగా ఓ విభాగం ఏర్పాటు**

**డాక్టర్లకు కేవలం చికిత్సలు, రోగుల బాధ్యతే**

**టీచింగ్ కాలేజీలకూ ఆరోగ్యశ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్**

**అక్కడి ప్రొఫెసర్లు సర్జరీలు చేస్తే ఇన్సెంటివ్‌లు**

**విద్య, వైద్యానికి ఒక్క రూపాయి కూడా కోత పెట్టం**

**శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, మార్చి 26 :** ప్రభుత్వ ఆస్పత్రులు, వాటి అనుబంధ వైద్య కళాశాలల నిర్వహణ బాధ్యతను గ్రూప్–1, 2 అధికారులకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు శాసనసభలో గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. "పెద్ద పెద్ద చదువులు చదువుకున్న డాక్టర్లకు ఆస్పత్రుల నిర్వహణ బాధ్యతలు ఇస్తే.. ఊడ్చేవాళ్లు.. తుడిచేవాళ్లు.. మిగతా సిబ్బంది వచ్చిన్రా లేదా అని చూసుకోవడానికే సరిపోతోంది. రోగులకు చికిత్స చేయడంతోపాటు నర్సు వచ్చిండా.. వాచ్‌మెన్ వచ్చిండా.. పార్కింగ్ ఎలా ఉంది తదితరాలన్నీ చూసుకోవాల్సి వస్తోంది. వాళ్లు చదువుకున్న చదువుకు, మైండ్ సెట్‌కు, వాళ్ల వ్యవహార శైలికి ఈ బాధ్యత సరిపోదు. చికిత్సను, ఆస్పత్రి నిర్వహణను వేరు చేయాలనుకుంటున్నాం. ఇందుకు ప్రత్యేకంగా ఒక వింగ్ ఏర్పాటు చేస్తాం. ప్రత్యేకంగా గ్రూప్–1, 2 అధికారులను నియమించి నిర్వహణ బాధ్యత అప్పగిస్తాం. రోగులకు చికిత్స బాధ్యతను ప్రొఫెషనల్ డాక్టర్లకు అప్పగించాలనుంటున్నాం" అని ప్రకటించారు. వైద్యాన్ని, ఆస్పత్రుల నిర్వహణను వేరు చేయాలని అనుకుంటున్నామని చెప్పారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ అంశంపై బీఆర్ఎస్ ఉప నేత హరీశ్ రావుతోపాటు పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు గురువారం సీఎం రేవంత్ రెడ్డి జవాబిచ్చారు. "నిధుల సమస్య వస్తే ఇంకెక్కడైనా కోత విధిస్తాం. కానీ, పేదల విద్య, వైద్యం విషయంలో ఒక్క రూపాయి కూడా కోత పెట్టం. విద్య, వైద్యమే మా ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యం. ప్రజలకు పోషకాహారాన్ని అందించనున్నాం. నాణ్యమైన, నైపుణ్య విద్యనూ అందిస్తాం. ఇందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతున్నాం" అని తెలిపారు. రాష్ట్రంలోని టీచింగ్ కాలేజీలకు ఆరోగ్యశ్రీ రోగులు రావడం లేదని, రోగులు వెళ్లే ఆస్పత్రుల్లో నిపుణులు లేరని, ఈ సమస్యను పరిష్కరించే దిశగా ఆలోచన చేస్తున్నామని చెప్పారు. టీచింగ్ కాలేజీలకు ఆరోగ్యశ్రీ రోగులను పంపించాలని భావిస్తున్నామని, అప్పుడు అక్కడి విద్యార్థులకూ మరింత అవగాహన పెరుగుతుందని తెలిపారు. టీచింగ్ ఆస్పత్రులకూ ఆరోగ్యశ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్ ఇస్తామని, అక్కడ చికిత్సలు చేసే ప్రొఫెసర్ డాక్టర్లకు ప్రత్యేక ఇన్సెంటివ్‌లు ఇవ్వాలని భావిస్తున్నామని వెల్లడించారు. "ఆరోగ్యశ్రీ కింద 2014 నుంచి 2023 డిసెంబరు 6వ తేదీ దాకా ప్రతినెల సగటున గత ప్రభుత్వం రూ.52 కోట్లు ఖర్చు పెట్టింది. మేం గత 27 నెలలుగా ప్రతినెల రూ.89 కోట్లు ఖర్చు పెట్టాం. బకాయిల వారసత్వం వారి (బీఆర్ఎస్) నుంచే వచ్చిందే. వాళ్ల బకాయిల భారాన్ని మోస్తూనే.. ఈ పథకం కింద రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పరిమితిని పెంచాం. మేం అధికారంలోకి వచ్చిన రోజు నుంచి ఇప్పటి వరకూ రూ.2,408 కోట్ల చెల్లింపులు చేశాం. ఇందులో ప్రభుత్వ ఆస్పత్రులకు రూ.927.99 కోట్లు, ప్రైవేట్ ఆస్పత్రులకు రూ.1480.52 కోట్లు చెల్లించాం. ప్రస్తుతం రూ.727.75 కోట్ల బకాయిలున్నాయి. గత ప్రభుత్వం వదిలి వెళ్లిన బకాయిలు తీసేస్తే.. మా ప్రభుత్వ హయాంలో చెల్లించాల్సిన బకాయిలు రూ.127 కోట్లే. పాత బకాయిలను వదిలించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాం" అని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. వీటిలోనూ ప్రభుత్వ ఆస్పత్రులకే రూ.496 కోట్ల బకాయిలు ఉన్నాయని, ప్రైవేట్ ఆస్పత్రుల బకాయిలు కేవలం రూ.231 కోట్లు మాత్రమేనని, ప్రైవేట్‌లో బకాయిలు తక్కువేనని చెప్పారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద చికిత్స చేయడం లేదనేది అపోహ మాత్ర మే అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూడా దుర్వినియోగం చేశారని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఆన్‌లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. 27 నెలల్లో రూ.2,046 కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఇచ్చామని, ఆరోగ్యశ్రీ కింద ఇచ్చిన రూ.2,400 కోట్లను కలుపుకొంటే పేదల వైద్యానికి రూ.4,500 కోట్లను ఖర్చు చేశామని వివరించారు.



జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నాటక ప్రదర్శన

## నాటక రంగ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

### రాష్ట్ర ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ కళా తపస్వి యెల్ల పోశెట్టి

వాస్తవం : వేములవాడ రూరల్

వేములవాడ పట్టణంలోని పద్మశాలి సంఘం మార్కండేయ నగర్ లో రెండు రోజులపాటు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి నాట్య కళా మండలి వేములవాడ మండలంలోని గుండన్నపల్లి, వేములవాడ కళాకారులచే నాటకము ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరం విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి, మాజీ కౌన్సిలర్ గూడూరు మధు, ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కో-ఆర్డినేటర్ బొడ్డు రాములు,జిల్లా సాంస్కృతిక కళా సంస్థల అధ్యక్షులు సావనపల్లి శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల అధ్యక్షులు వారాల దేవయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి రాజేశం గౌడ్, నాట్య కళామండలి నిర్వాహకులంద రు.కలిసి జ్యోతి వెలిగించి నాటక ప్రదర్శనను ప్రారంభించారు.అనంతరం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి మాట్లాడుతూ … .గత 32 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం నాటక కళా మండలి ఆధ్వర్యంలో ప్రదర్శన కార్యక్రమం క్రమం తప్పకుండా నిర్వహించడం చాలా సంతోషమని, నాటకరంగ కళాకారులను తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆదుకొని కళాకారులకు జీవనోపాధి కల్పించాలని,ప్రాచీన కళలు కనుమరుగు కాకుండా చూడాలని కోరారు. కళాకారులను అభినందించారు.



# మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా

## తస్మాత్ జాగ్రత్త

### సిరిసిల్ల పట్టణ సిఐ శ్రీనివాస్

వాస్తవం : సిరిసిల్ల

మద్యం సేవించి వాహనాన్ని నడిపిస్తే శిక్షలు, జరిమానాలు తప్పవని సిరిసిల్ల పట్టణ సిఐ శ్రీనివాస్ హెచ్చరించారు.డ్రంక న్ డ్రైవ్‌లో పట్టుబడిన 22 మంది మందు బాబులకు జరిమానాలు విధించారు.సిరిసిల్ల పట్టణ పరిధిలో 22 మంది మందు బాబులు పట్టుబడగా వారిని సిరిసిల్ల పోలీసులు గురువారం కోర్టులో ప్రవేశపెట్టగా ముగ్గురికి ఒక్కొక్కరికి 1000 రూపాయలు, ఇద్దరికి ఒక్కొక్కరికి 1500 రూపాయలు,10 మందికి ఒక్కొక్కరికి 2000 రూపాయలు, ఒక్కరికి 2500 రూపాయల జరిమాన,05 గురికి ఒక్కొక్కరికి 5000,ఒక్కరికి 7000 రూపాయల జరిమానలు విధిస్తు మేజిస్ట్రేట్ జయ శ్రీ తీర్పు వెల్లడించినట్లు టౌన్ సిఐ శ్రీనివాస్ తెలిపారు.సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు ట్రాఫిక్ ఎస్ఐ దిలీల్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ…ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# జనగణన అధికారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి

## స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా శాఖ విజ్ఞప్తి

వాస్తవం : వేములవాడ

ఏప్రిల్, మే 2026 లో జరగబోయే ఇంటింటి జనగణన కోసం పర్యవేక్షకులు,జన గణన అధికారుల కేటాయింపు నిమిత్తం వేములవాడ మున్సిపల్ కమిషనర్, అర్బన్, రూరల్ తహసీల్దార్ లకు స్టేట్ టీచర్స్ యూనియన్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి మోగిలి లక్ష్మణ్ గురువారం వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు మొగిలి మాట్లాడుతూ… జనగణన అధికారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని,సర్వే చేసిన ఉపాధ్యాయులకు మొదటి ప్రాధాన్యత ఇస్తు జనగణన విదుల కేటాయింపు జరగాలని,కేడర్ ఉపాధ్యాయులకు పర్యవేక్షక విధుల కేటాయింపు కోసం సీనియారిటీని పరిగణించండని,ఎస్ జి టి కేడర్ ఉపాధ్యాయులకు ఎన్యూమరేటర్ విధుల కేటాయింపు కోసం సీనియారిటీని పరిగణించండని,ఎవరైనా ఎన్యూమరేటర్ విదులు చేయమని తెలిపిన ఎడల వారి స్థానంలో కొత్తవారికి విదులు కేటాయించాలని,అన్ని కేడర్లకు విదుల కేటాయింపు జరగాలని,ఉన్నతపాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు, సీనియర్ ఉపాధ్యాయులు ఎస్ ఎస్ సి మూల్యాంకన విదులలో ఉంటారని, కావున గణన విదుల కేటాయింపు నుండి మినహాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ జి టి వేములవాడ అర్బన్, రూరల్ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కిషన్, తిరుపతి, శ్రీధర్ పాల్గొన్నారు.



## చెన్నూరు పట్టణంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో

# పోలీసుల ఆరైవ్ అలైవ్




వాస్తవం : చెన్నూర్ అర్బన్

గ్రామీణ ప్రాంత ఆటో డ్రైవర్లకు ట్యాక్సీ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి పాలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్ర మం ఏర్పాటు చేసినట్లు మంచిర్యాల డీసీపీ భాస్కర్ తెలిపారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించి తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని డీసీపీ భాస్కర్, సూచించారు.రోడ్డు ప్రమాదాలు అనేవి వ్యక్తిగత నిర్లక్ష్యం మూలంగానే ఎక్కువ జరుగుతున్నాయని. వాటిపై అవగాహన కల్పించి నివారించడాకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు, అనంతరం పట్టణంలోని. గాంధీ చౌక్ ప్రాంతంలో పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డీసీపీ ప్రారంభించారు.ఈకార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

# మత మార్పిడి కులానికి వర్తించదని సుప్రీంకోర్టు తీర్పుకు స్వాగతం



వాస్తవం : సిరిసిల్ల

మత మార్పుడితో కులవర్తించదనే సుప్రీంకోర్టు వెల్లడించిన తీర్పుకు స్వాగతించినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా విశ్వహిందు పరిషత్ ధర్మ ప్రచార ప్రముఖ అధ్యక్షులు భక్తులవార్ మోహన్ వెల్లడించారు.సిరిసిల్లలో గురువారం మోహన్ మాట్లాడుతూ…మతం మార్పుతో ఎస్సీ వాళ్లకు ఎస్సీ కోట హక్కులు పొందలేరని, క్రిస్టియన్ మతంలో ఉంటే ఎస్సీ కింద గుర్తించలేదని, హక్కులని పొందలేరని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని స్వాగతిస్తున్నట్లు వెల్లడించారు.

# భీమారం పోలీస్ స్టేషన్‌ని సందర్శించిన మంచిర్యాల డీసీపీ



వాస్తవం : జైపూర్

మంచిర్యాల డీసీపీ భాస్కర్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్, సీఐ నవీన్ తో కలిసి భీమారం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా డీసీపీ స్టేషన్ పరిసరాలను పరిశీలిమచడం తో పాటు, స్టేషన్ భౌగోళిక పరిస్థితులు, సిబ్బంది పనితీరు, స్టేషన్ పరిధిలో అధికంగా నమోదయ్యే కేసుల వివరాలతో పాటు, గ్రామాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడి సిబ్బందికి ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకొని, పోలీస్ స్టేషన్ రికార్డ్ లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పెండింగ్ కేసుల పై డీసీపీ ఆరా తీయడంతో పాటు నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను ఎస్ఐ రాజేందర్‌ని అడిగి తెలుసుకొన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలను సందర్శించాలని, మారుమూల ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు.

# పవర్ ప్లాంట్.. శ్వాసకోశ వ్యాధులతో గ్రామాలు విలవిల

## కాలుష్య కాటుకు రైతులు బలి
## ప్రజలను ఎవరు పట్టించుకోరా?
## కాంగ్రెస్ నాయకుడు నిట్టూరి జనార్ధన్



వాస్తవం : జైపూర్

జైపూర్ మండలంలో ఉన్న సింగరేణి విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్‌తో పెగడపల్లి,గంగిపల్లి, ఎల్కంటి,గ్రామాల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నా గత ఐదేళ్లుగా ఒక్క లీడర్ కూడా పట్టించుకోలేదని నాయకులు ముందుగానే స్పందించి ఉంటే ప్రజలకు ఈ పరిస్థితి వచ్చేది కాదని నిట్టూరి జనార్ధన్ విమర్శించారు.లీడర్ల స్వభావం కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడారు.పవర్ ప్లాంట్‌ను ప్రశ్నిస్తే నా పనులు జరగవు అని ముందుగానే గమనించి లీడర్లు గ్రామాలను నాశనం చేశారని అన్నారు.సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ వల్ల వెలువడుతున్న కాలుష్యం పరిసర గ్రామాల ప్రజల జీవనాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోందని కాంగ్రెస్ నాయకుడు నిట్టూరి జనార్ధన్ ఆందోళన వ్యక్తం చేశారు.ప్లాంట్ నుంచి విడుదలవుతున్న బూడిద,దుమ్ము రసాయన కణాలు గాలిలో కలసి ప్రజలు పీల్చుకోవడం వల్ల అనేక రకాల అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లుగా ప్లాంట్ ప్రభావిత గ్రామాల్లో ప్రజలు శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు చిన్నపిల్లలు తీవ్రంగా ప్రభావితమవుతున్నారని చెప్పారు.దగ్గు ఆస్తమా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు కళ్ల మండుట చర్మ వ్యాధులు వంటి సమస్యలు విపరీతంగా పెరిగాయని పేర్కొన్నారు. కొంతమంది ప్రజలు దీర్ఘకాలిక అనారోగ్యంతో ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాకుండా పవర్ ప్లాంట్ నుంచి వచ్చే బూడిద (ఫ్లై యాష్) పొలాలపై పడడం వల్ల వ్యవసాయ భూములు నాశనం అవుతున్నాయని పంట దిగుబడులు తగ్గుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.తాగునీటి వనరులు కూడా కాలుష్యానికి గురవడంతో గ్రామస్తులు శుద్ధమైన నీరు దొరకక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.ప్రతిరోజూ ఇళ్లపై వీధులపై దుమ్ము పొరలా పేరుకుపోవడం వల్ల ప్రజలు ఇంటి బయటకు రావడానికే భయపడే పరిస్థితి నెలకొన్నదని అన్నారు.మహిళలు, పిల్లలు ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతుండగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు కూడా కాలుష్యం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ప్లాంట్ యాజమాన్యం వెంటనే కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టాలని ఫ్లై యాష్ నియంత్రణకు ఆధునిక సాంకేతికతను వినియోగించాలని, ప్రభావిత గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా నష్టపోయిన రైతులకు అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలకు తగిన పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇకనైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని నిట్టూరి జనార్ధన్ హెచ్చరించారు.

# ఆపద్బాంధవులుగా 108 సేవలు...

## భూపాలపల్లిలో వేలాది ప్రాణాలకు రక్షణ
## జిల్లా ఈఎమ్ఈ వి.రాజు నాయక్
## మార్చి 2025 నుండి ఫిబ్రవరి 2026 వరకు
## మొత్తం 14,423 కేసులు



వాస్తవం : భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 108 అంబులెన్స్ సేవలు ఆపద్బాంధవులుగా నిలుస్తూ అత్యవసర సమయాల్లో ప్రజలకు అండగా నిలుస్తున్నాయి. మార్చి 2025 నుండి ఫిబ్రవరి 2026 వరకు మొత్తం 14,423 అత్యవసర ఘటనలకు స్పందించి సిబ్బంది సేవలు అందించారు. ఈ కాలంలో 1,193 రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోగా, 1,326 గర్భిణీ అత్యవసర పరిస్థితులు నమోదయ్యాయి. గ్రామీణ, దూర ప్రాంతాల్లో 108 సేవలపై ప్రజల ఆధారం పెరిగినట్లు అధికారులు వెల్లడించారు. వైద్య అత్యవసరాల్లో కడుపు నొప్పి 1,715 ఘటనలు, శ్వాసకోశ సమస్యలు 1,250 ఘటనలు నమోదయ్యాయి. అదనంగా 749 అపస్మారక స్థితి, 912 గుండె సంబంధిత వ్యాధులు నమోదయ్యాయి.ఇక 689 విషప్రయోగాలు, 565 పట్టు వ్యాధి ఘటనలు, 316 ఆత్మహత్య యత్నాలు చోటుచేసుకున్నాయి. 325 పక్షవాతం ఘటనలు, 358 జంతు దాడులు, 16 అగ్ని ప్రమాదాలు,కాలిన గాయాలు నమోద య్యాయి.అత్యవసర కాల్ వచ్చిన వెంటనే 30 సెకండ్లలో వా హనం బయలుదేరడం, ఘటన స్థలంలోనే ప్రాథమిక వైద్య సేవలు అందించడం 108 సేవల ప్రత్యేకతగా నిలుస్తోంది. పియం శివ కుమార్ మాట్లాడుతూ ప్రాణాపాయ పరిస్థితుల్లో వేగంగా స్పందించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వే సవి కాలంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూ చించారు. అత్యవసర వైద్య సిబ్బంది రాజు నాయక్ మాట్లా డుతూ దూర ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో కూడా సేవలు ఆలస్యం కాకుండా అందించేందుకు చర్యలు చేపడుతున్నా మని తెలిపారు. జిల్లాలో 108 అంబులెన్స్ సేవలు అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడుతూ ప్రజలకు భరోసాగా నిలుస్తున్నాయి. ప్రజలు రోడ్డు భద్రతా నియమాలు పాటించ డంతో పాటు వేసవి జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

# స్వాతంత్ర సమరయోధుడు కామ్రేడ్ ధర్మ బిక్షంకు ఘన నివాళులు



వాస్తవం : రాజేంద్రనగర్

ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, మాజీ ఎంపీ కామ్రేడ్ ధర్మ బిక్షం 15వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన సిపిఐ నాయకులు. గురువారం పార్టీ కార్యాలయంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి జే. విజయానంద్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు జే. ఆనంద్ గౌడ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనునిత్యం గీత కార్మికుల సంఘం కోసం బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేసిన యోధుడు ధర్మబిక్షం అని ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు. గీత కార్మికులను ఆదుకోవాలని వారికి వృద్ధాప్య పింఛన్ అదే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జె. సదానందం గౌడ్, కె. మధు, జే. తేజు గౌడ్, జె. రిత్విక్ గౌడ్, సత్యనారాయణ, బబ్లు, హర్ష తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ముట్టడి చేస్తాం



## కోటపల్లి మండల యూత్ అధ్యక్షులు
## ఎల్ హెచ్.పి ఎస్ బాపు నాయక్

వాస్తవం : చెన్నూర్ ఆర్ సి

పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్ కి తరలించారు వారు మాట్లాడుతూ బంజారాలకు మంత్రి పదవి ఇచ్చేదాకా వదిలిపెట్టం అన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ అరెస్టులకు భయపడమని ఎల్ హెచ్ పి ఎస్ యూత్ అధ్యక్షులు బాపు నాయక్ మా జాతి కోసం పోరాటం చేస్తూనే ఉంతాం డల అభివృద్ధి బోర్డ్ తండాలను పంచాయతీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు కులగణాలలో ఎస్టి లంబాడి జనాభాను బహిరతం చేయాలన్నారు.ఎస్టి లు సాగు చేస్తున్న భూములు శాశ్వతంగా పట్టాలు ఇవ్వాలని ఈరోజు కోరారు.

# బీర్కూంలో తై బజారుకు వేలం పాట



వాస్తవం : బీర్కూర్

బీర్కూర్ గ్రామపంచాయతీ కార్యలయం ఆవరణలో గురువారం సర్పంచ్ అరిగే ధర్మతేజ అద్వర్యంలొ తై బజార్ వేలం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారు 8మంది పోటీ పడ్డారు నిజామాబాద్ జిల్లా పోతంగల్ గ్రామానికి చెందిన గంగరాజులు రూ.4,31,000లకుతై బజార్ దక్కించుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి గంగారాం తెలిపారు.ఈకార్యక్రమంలో వార్డుసభ్యులువివిధపార్టీలునాయకులు పాల్గొన్నారు.

# ఆహార నాణ్యతలో లోపాలు సహించం



## జిల్లా కలెక్టర్ హైమావతి

వాస్తవం : దౌల్తాబాద్

విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత లోపాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని జిల్లా కలెక్టర్ హైమావతి హెచ్చరించారు. దౌల్తాబాద్ మండలం శేరిపల్లి బంధారం గ్రామంలోని మహాత్మ జ్యోతి భాపూలే బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పలుచటి పప్పుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భోజనం నాణ్యంగా, పరిశుభ్రంగా ఉండేలా వంట సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు మరుగుదొడ్లు మైదానంలో ఉన్నాయని రాత్రి వేళల్లో భయపడుతున్నారని వసతి గృహంలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాల్సిందిగా ప్రిన్సిపల్ తెలుపగా ఈడబ్ల్యూఐడిసి అధికారులు వర్షిత్ వేస్తారని తప్పనిసరిగా నిర్మించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థుల క్రమశిక్షణ అలవాట్లు ప్రవర్తన నియమావళి ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని చదువు, భోజనం, వసతి విషయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపల్ కరుణ ప్రియదర్శిని,ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

# ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధాన్ని మోడీ ఖండించాలి

**మోడీ వైఫల్యం వల్లే గ్యాస్ పెట్రోల్ డీజిల్ ఇబ్బందులు**

**యుద్ధం వద్దు శాంతి ముద్దు**

**సిరిసిల్లలో సిపిఎం రాష్ట్ర ఆధ్వర్యంలో నిరసన**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం డి అబ్బాస్**

వాస్తవం : సిరిసిల్ల

ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధం ఆపాలని, ప్రపంచ శాంతి కోసం భారత ప్రభుత్వం ఇతర దేశాలతో కలిసి కృషి చేయాలని మోడీ వైఫల్యం వల్లే గ్యాస్ పెట్రోల్ డీజిల్ కొరత ఏర్పడి భారత ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ అన్నారు.యుద్ధం వద్దు శాంతి ముద్దు.గ్యాస్ పెట్రోల్ డీజిల్ కొరతను అరికట్టాలని కోరుతూ సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిరసన ప్రదర్శన నిర్వహించారు.అంతకుముందు నెహ్రూ నగర్ ఆర్ఎంపి భవన్ లో సిపిఐం జిల్లా స్థాయి విస్తృత సమావేశం ఆ పార్టీ కార్యదర్శ వర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.29న చార్మినార్ వద్ద నుండి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించాలని,లౌకిక, ప్రజాస్వామ్య, వామపక్ష రాజకీయ పార్టీలు, సంస్థలు నిర్ణయించాయని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి. అబ్బాస్ మాట్లాడుతూ ...అమెరికా ఇజ్రాయిల్ దేశాలు అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా కనీసం మానవత విలువలు పాటించకుండా దాడి చేయడాన్ని ప్రపంచమంతా ముక్త కంఠంతో ఖండించాలని అన్నారు. ఇరాన్ అంతర్జాతీయ అణు ఒప్పందానికి అనుగుణంగా విద్యుత్ ప్రయోజనాలకే అణు కార్యక్రమం చేపడతామని ప్రకటించింద







న్నారు.ఇరాన్ అణుబాంబు తయారు చేయడం లేదని అమెరికా ఉగ్రవాద నిరోధక విభాగం ప్రకటించిందని, అయినా అణ్వాయుధాలు ఉన్నాయనే నెపంతో దాడి చేయడం దుర్మార్గం అని అన్నారు. ఇరాన్ లో తన కీలుబొమ్మ ప్రభుత్వాన్ని ప్రతిష్టించి ఇరాన్ చమురు నిల్వలను కొల్లగొట్టాలనే కుట్రతోనే అమెరికా ఇలాంటి దుస్సాహసానికి పాల్పడిందని విమర్శించారు. భారత ప్రభుత్వం మన అలీన విదేశాంగ విధానాన్ని వదిలేసి అమెరికా ఇజ్రాయిల్ వైపు మొగ్గు చూపుతున్నదని, యుద్ధం ఆపడానికి కృషి చేయకుండా అమెరికాకు లొంగుబాటు వైఖరి తీసుకున్నదని దుయ్యబట్టారు. యుద్ధం వల్ల గ్యాస్ సిలిండర్ల ధరలు పెరిగి సాధారణ ప్రజల పైన వేల కోట్ల రూపాయల భారం పడింది. గ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత కారణంగా ప్రజలు క్యూ లైన్ లలో నిలబడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. హోటల్స్, హాస్టల్స్ మూతపడ్డాయి, వేలాది మంది ఉపాధి కోల్పోయారని అన్నారు. గల్ఫ్ దేశాలలో కోటి మంది భారతీయులు ఉపాధి పొందుతున్నారని యుద్ధం వల్ల వారి ప్రాణాలు, ఉపాధి ప్రమాదంలో పడ్డాయని అన్నారు. అమెరికాకు భయపడి యుద్ధం పట్ల నోరు మెదపకుండా ఉన్న మోడీ యుద్ధం వల్ల దేశం కరోనా నాటి పరిస్థితిని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ప్రజలకు పిలుపునివ్వడం సిగ్గుచేటని అన్నారు. ప్రపంచ శాంతి కోసం, యుద్ధాల వలన జరిగే నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరు మోడీ విధానాలను ఖండించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ...భారత ప్రజలు సాంప్రదాయంగానే శాంతికాముకులని భారత ప్రభుత్వం శాంతి కోసం కృషి చేయడం కోసం ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడానికి ప్రజలు కృషి చేయాలని చెప్పారు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన వారు, యుద్ధ విరమణ జరగాలని మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలన్నారు అమెరికా సామ్రాజ్యవాదం భారతదేశానికి తీరని ద్రోహం చేస్తుందని యువతరం దానికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, జవ్వాజీ విమల, కోడం రమణ, మల్లారపు అరుణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ, గురిజాల శ్రీధర్, అన్నల్దాస్ గణేష్, వివిధ ప్రజాసంఘాల నాయకులు మిట్టపల్లి రాజమల్లు, ఎలిగేటి రాజశేఖర్, గీస బిక్షపతి, మనోజ్ , సురేష్, కమలాకర్, ఆడెపు రజిత, దాసరి రూప, వడ్ల లక్ష్మీ, సావన పెల్లి రాములు, గుండు రమేష్, నర్సింహారెడ్డి, సురేష్, రామంచ అశోక్, శ్రీనివాస్, ప్రభాకర్, రాజెల్లయ్య, కిషన్, సుజాత, రమేష్, లక్ష్మీ రాజం, పోచమల్లు,పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పాటించండి, ప్రాణాలను కాపాడుకోండి

**అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకటస్వామి**

వాస్తవం : రామగుండం రూరల్

ట్యాంకర్ డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించిన ఎసిపి మడత రమేష్, సిఐ ప్రవీణ్ కుమార్.. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం కుందనపల్లి గ్రామంలోని ఐఓసీఎల్ పెట్రోల్, డిపోలో అరైవ్ అలైవ్ కార్యక్రమం మూడవ దశలో భాగంగా అంతర్గం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకటస్వామి ఆధ్వర్యంలో కుందనపల్లి లోని డిపోలో ట్యాంకర్ డ్రైవర్లకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ మడత రమేష్ రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్ ట్యాంకర్ డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించ




డం ప్రతి డ్రైవర్ బాధ్యత అని తెలిపారు. ముఖ్యంగా ట్యాంకర్ డ్రైవర్లు దూర ప్రాంతాలకు ప్రయాణాలు చేసే సందర్భంలో జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని, అలసటతో డ్రైవింగ్ చేయరాదని, అలసట వచ్చిన వెంటనే డ్రైవర్లు పది నిమిషాలు పక్కకు ఆపుకొని విశ్రాంతి తీసుకొని డ్రైవింగ్ మొదలు పెట్టాలని సూచించారు. వేగ పరిమితులను పాటించడం, సీటుబెల్ట్ ధరించడం, మొబైల్ ఫోన్ వినియోగాన్ని నివారించడం,మద్యం సేవించి వాహనం నడపకూడదని స్పష్టం చేశారు.అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ట్యాంకర్ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణిస్తామని హామీ ఇచ్చారు.

# చెక్కపల్లి పాఠశాలలో విద్యార్థులచే విత్తన బంతుల తయారీ



వాస్తవం : వేములవాడ రూరల్

అంతర్జాతీయ అటవీ దినోత్సవం సందర్భంగా గురువారం వేములవాడ మండలం చెక్కపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే విత్తన బంతులను తయారు చేయించడంతో పాటు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అడవులను సంరక్షించడం లో భాగంగా ఈ విత్తన బంతులు (సీడ్ బాల్స్) ఎంతగానో ఉపయోగపడతాయని,అంతేకాకుండా విద్యార్థులకు విత్తన బంతులు తయారు చేయడం పై అవగాహనతో పాటు, పర్యావరణ పరిరక్షణలో భాగంగా పచ్చని చెట్లను విస్తరించడంలో ఇట్టి విత్తన బంతుల యొక్క ప్రాధాన్యత విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో 70 మంది విద్యార్థులు 1000కి పైగా విత్తన బంతులను తయారు చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోకిని కిషన్ సీడ్ బాల్స్ అడవులను పెంపొందించడంలో ప్రముఖ పాత్ర వహిస్తాయని సూచించారు. విత్తన బంతులను తయారుచేసిన విద్యార్థిని విద్యార్థులను, నేషనల్ గ్రీన్ కోర్ గైడ్ టీచర్ దూస సంతోష్ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ సందర్శనకు విద్యార్థులు ఎంపిక

**సందర్శించిన విద్యార్థులు**

వాస్తవం : వేములవాడ

అగస్త్య ఫౌండేషన్, ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇండియా కా మూన్షాట్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 59 మంది విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ లోని శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ సందర్శనకు ఎంపిక కాగా ఆ విద్యార్థుల్లో భాగంగా వేములవాడ పట్టణంలోని పీఎం శ్రీ గర్ల్స్ ఉన్నత పాఠశాల నుండి నలుగురు విద్యార్థులు ఎం చరణ్ తేజ, ఎస్ శివతేజ, ఎన్ రవితేజ, జి మణిశంకర్, గైడ్ టీచర్ చక్రపాణి అరుంధతి ఆధ్వర్యంలో గురువారం సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ ను సందర్శించారు.ఈ పర్యటనలో అంతరిక్ష పరిశోధన సాంకేతిక పురోగతిని ప్రత్యక్షంగా చూసి తెలుసుకున్నారు. విద్యార్థులు



శ్రీహరికోటకు ఎంపికై స్పేస్ సెంటర్ సందర్శనకు వెళ్ళినందుకుగాను జిల్లా విద్యాధికారి డాక్టర్ బి జగన్మోహన్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి దేవయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బన్నాజి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులను గైడ్ టీచర్ ను అభినందించారు.

# వినతులు చేసిన పట్టించుకోని అధికారులు

### వేములవాడ రూరల్ బిజెపి మండలాధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్

వాస్తవం : వేములవాడ రూరల్

వినతులు చేసినా అధికారులు పట్టించుకోవడంలేదని రూరల్ భారతీయ జనతా పార్టీ  అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆరోపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. వేములవాడ లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పరమేష్ మాట్లాడుతూ... ఈనెల 17న మండలంలో పలు సమస్యలపై రూరల్ తహశీల్దార్ కి వినతి పత్రం ఇవ్వగా ఇప్పటివరకు వాటికి స్పందించని వారికి చిత్తశుద్ధి లేదని ప్రశ్నించారు.వేములవాడ రూరల్ మండలంలోని  జయవరం నుండి బొల్లారం గ్రామాల పరిధిలోని మూలవాగు నుండి ఇసుక తీయడం వల్ల భూగర్భ జలాలు అండగట్టి ఇక్కడి రైతులకు వ్యవసాయానికి నీరు లేక బాధపడుతుంటే అధికార యంత్రాంగం మాత్రం ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చే విధంగా పనిచేస్తుందని విమర్శించారు మండలంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సంఖ్య ఎంత ఇప్పటివరకు ఎన్ని పూర్తయ్యాయో? ఇందిరమ్మ ఇండ్ల



పేరు చెప్పుకొని మూలవాగు నుండి ఎన్ని క్యూబిక్ మీటర్ల ఇసుకను తరలించారని  ప్రశ్నించారు.జెసిబి లు పెట్టి టిప్పర్లతో ఇసుకను తరలించడం ద్వారా ఇక్కడి భూగర్భ జలాలు అడుగంటి రైతులు సాగునీరు తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారని,మూల వాగుపై నిర్మించిన బ్రిడ్జిలకు సమీపంలో ఇసుక రీచ్ లు ఏర్పాటు చేయడం వల్ల వాటి పిల్లర్లు తేలాయని, ప్రభుత్వ ఆస్తులను కాపాడి ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్షణమే ఇక్కడనుండి ఈ ఇసుక రీచ్ లను వేరే ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేశారు.ఇదే మూలవాగుపై గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అనాలోచితంగా నిర్మించిన చెక్ డాములను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేసి వాటి నిర్మాణాన్ని పూర్తి చేయకపోవడం వల్ల వచ్చే వర్షాకాలంలో వచ్చే వరదల వల్ల దానిని ఆనుకొని ఉన్న పంట పొలాలకు నష్టం జరిగే పరిస్థితి ఉన్నందున ప్రభుత్వం వెంటనే వాటి నిర్మాణాన్ని పూర్తిచేసి రైతులకు నష్టం కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు.గత మున్సిపల్ ఎలక్షన్ లో మల్లారం రోడ్డు లో బ్రిడ్జి నిర్మించామని ఎమ్మెల్యే  ప్రచారం చేయగా, మరి ఆ బ్రిడ్జి కనెక్టింగ్ రోడ్డు నిర్మించడం మర్చిపోయారని,ఈ బ్రిడ్జి పైనుండి టిప్పర్లు ద్వారా ఇసుకను తరలించడంతో ఈ ప్రాంతం గుండా వెళ్లే ప్రయాణికులకు కంటి సమస్యలు రోడ్డు గుంతల వల్ల శరీర సమస్యలు వస్తున్నాయని వెంటనే బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మండలంలోని హనుమాజీపేట సర్పంచ్ జంక మధు, నమిలి గుండపల్లి ఉపసర్పంచ్ గుంటి వంశీకృష్ణ, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తోట శేఖర్, మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్, మండల ఉపాధ్యక్షులు పల్లికొండ నారాయణ, మండల కార్యదర్శి గుమ్మడి శ్రీనివాస్, వార్డ్ సభ్యులు మనోజ్, బూత్ అధ్యక్షులు కల్లెట్ల నరేష్, ఆడేపు విజయ్, సీనియర్ నాయకులు మారాజు దిలీప్, బండారి సంతోష్, పాల్గొన్నారు.

# మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా చూడాలి

### మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్ కోరబోయిన సరస్వతి

వాస్తవం : అందోల్

అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారుల పై ఉందని భూములనుఅన్యా క్రాంతం కాకుండా చూడాలని అందోల్ జోగిపేట మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ కోరబోయిన సరస్వతి మున్సిపల్ సమావేశంలో  అన్నారు. అందోల్ జోగిపేట మున్సిపల్ సర్వసభ్య సమావేశం చైర్మన్ కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని మంచినీటి సమస్య తలెత్తకుండా అవసరమైన చోట బోర్లు వేసి నీటి ఎద్దడి తలెత్తకుండా



చూడాలని, అలాగే ప్రభుత్వ భూముల చుట్టూ ఫెన్సింగ్ వేసి కాపాడుకోవాలని తెలిపారు. ముఖ్యంగా పట్టణంలోని క్లాక్ టవర్ నుండి 12వ వార్డు వరకు అక్కడ సిసి రోడ్డు వేసి సమస్య పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డికి ఆమె వినతి పత్రంసమర్పించారు. అనంతరం సర్వ సభ్య సమావేశంలో సభ్యులు పట్టణంలోని సమస్యల గురించి చర్చించుకున్నారు. అనంతరం నేడు జరిగే శ్రీరామనవమి కళ్యాణానికి పబ్బతి హనుమాన్ దేవాలయంలో శ్ర రామ నవమి ఉత్సవాల కు హాజరు కావాలని 15వ వార్డ్ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు అందరూ కౌన్సిలర్లను ఆహ్వాన పత్రికను ఇచ్చి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ చిట్టి బాబుఆయా వార్డుల కౌన్సిలర్లు పట్లూరి శివ శేఖర్, అనిల్, పట్లోళ్ల శీను, నాగరత్నం గౌడ్, మహిళా కౌన్సిలర్లు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 1 నుంచి మన ఇసుక వాహనంతో సరఫరా

### ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి
### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు
### ఇబ్బందులు రావద్దు
### ఇసుక అక్రమ రవాణా చేస్తే
### కఠిన చర్యలు తీసుకుంటాం
### రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి మన ఇసుక వాహనం ద్వారా నిర్మాణ పనులకు ఇసుక సరఫరా అవుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు.మన ఇసుక వాహనం ఆన్ లైన్ విధానం, ఇసుక సరఫరా తదితర అంశాలపై జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్





బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఏప్రిల్ 1నుంచి మన ఇసుక వాహనం ద్వారా ఇసుక సరఫరా చేయాలని సూచించారు. జిల్లా కమిటీ ఆమోదించిన ఇసుక రీచ్ ల నుంచే ఇసుక తరలించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక ఇబ్బందులు రావద్దని స్పష్టం చేశారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మండల, డివిజన్, జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ టీంలు ఏర్పాటు చేయాలని,ఆయా ఇసుక రీచ్ లను రెవెన్యూ, పోలీస్ అధికారులు తనిఖీ చేయాలని సూచించారు. ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా  చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని ఇటుక ఇటుక బట్టీలు నిబంధనలకు అనుగుణంగా అనుమతులు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.నిర్ణీత సమయంలోనే ఇసుక సరఫరా చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లాఎస్పీ మహేష్ బి గితే సూచించారు. ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిరంతరం నిఘా పెడతామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా మైనింగ్ అధికారి క్రాంతి కుమార్, సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, నీటి పారుదల, భూగర్భ జల, అధికారులు, తహసీల్దార్ లు, ఎస్ హెచ్ ఓలు, పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు,
పదవీ విరమణ
శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

# వన్య ప్రాణుల దాహార్తి కోసం నీటివసతి ఏర్పాటు

## టీజీఎఫ్ డీసీ



వాస్తవం : జైపూర్

ఎండలు మండి పోతున్న ఈ వేసవిలో అడవులు, ప్లాంటేషన్ లలో సంచరించే వన్య ప్రాణుల దాహం తీర్చడానికి తెలంగాణా అటవీ అభివృద్ధి సంస్థ (టీజీ ఎఫ్ డీసీ ) ఆధ్వర్యంలో నీరు నిల్వ ఉండేలా వసతి సౌకర్యం ఏర్పాటు చేశారు. ..వివరాల్లోకి వెళ్తే మంచిర్యాల రేంజ్ పరిధిలోని జైపూర్ మండలం ముదికుంట అటవీప్రాంతం లో టీజీ ఎఫ్ డీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్లాంటేషన్ లలో ఒక కాలువ లో ఒక చోట నీటి ఊటను ప్లాంటేషన్ వాచర్ శంకర్ గమనిం చారు. ఈ సమాచారం తెలిసిన వెంటనే టీజీ ఎఫ్ డీసీ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ దీనికి ఒక కార్య రూపం దాల్చారు. గురువారం ప్లాంటేషన్ వాచర్ శంకర్, కొంత మంది కూలీల సహాయంతో జంతువులు తాగడానికి వీలుగా నీటి ఊట నీరు వృధాగా పోకుండా కొంత మేరకు మట్టి పూడిక తీయించి అడ్డు కట్ట వేయడం తో నీరు నిల్వ గా ఆగిపోయింది. ఈ సందర్బంగా ప్లాంటేషన్ మేనేజర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ మూగ జీవాలైన వన్య ప్రాణులు వేసవిలో తాగు నీరు దొరకక చాలా ఇబ్బందులు పడుతుంటాయని, వాటి దాహార్తి తీర్చడం కోసం చిరు ప్రయత్నం చేసినట్లు తెలిపారు.

# ఆధునిక యుగంలో డిజిటల్ విద్యా భోదన కీలకం



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం సనుగుల గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్యానల్ బోర్డ్ (టివి)ని మండల విద్యాధికారి ఓరుగంటి వినయ కుమార్, సర్పంచ్ బొడిగె లావణ్య -అనిల్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ మాట్లాడుతూ ...ఆధునిక యుగంలో విద్యా రంగంలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందని,విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి డిజిటల్ విద్యా బోధన అత్యవసరమైందని అన్నారు. పాఠశాలలు, కాలేజీలలో విద్యార్థులకు డిజిటల్ లెర్నింగ్ పద్ధతులపై అవగాహన కల్పించాలని, ఉపాధ్యాయులు డిజిటల్ సాధనాలు, ఆన్లైన్ ప్లాట్ ఫార్మ్‌లు, స్మార్ట్ క్లాస్‌రూమ్ విధానాలు గురించి వివరించారు. విద్యార్థులు మొబైల్ యాప్‌లు, ఈ-లెర్నింగ్ వెబ్‌సైట్లు, వీడియో లెక్చర్లు ద్వారా సులభంగా నేర్చుకోవచ్చని తెలిపారు డిజిటల్ విద్య ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత, స్వయంపరన సామర్థ్యం పెరుగుతుందని చెప్పారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో కూడా డిజిటల్ విద్య విస్తరణ అవసరమని సూచించారు. విద్యార్థులు డిజిటల్ పాఠ్యాంశాలపై ఆసక్తి చూపుతూ భవిష్యత్తులో ఈ విధానం ద్వారా మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ శనిగరపు స్వామి, ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, నాతరి నాగమణి, చింతల హారిష్మ, ఎగోళం మాదవి, యాస నవ్య, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజల శ్రేయస్సు కోసం పరితపించిన నాయకుడు మోహన్ రెడ్డి



వాస్తవం : హుస్నాబాద్

ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించిన నాయకుడు కామ్రేడ్ కీ.శే. మోహన్ రెడ్డి అని కుమారుడు మల్లికార్జున్ రెడ్డి అన్నారు. మోహన్ రెడ్డి 30వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ... హుస్నాబాద్ ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీలో చేరి సుమారు 25 సంవత్సరాలుగా ప్రజల కోసం సేవలు చేసి పనిచేసిన నాయకుడు మోహన్ రెడ్డి అని కొనియాడారు. నిజాయితీగా పని చేసినందుకు అప్పటి పీపుల్స్ వార్ పార్టీ నాయకులు కొంతమంది తప్పుడు మాటలు విని వాస్తవాలు తెలుసుకోకుండా పోలీస్ ఇన్ ఫార్మర్ గా చిత్రీకరించి అన్యాయంగా చంపి కుటుంబాన్ని సైతం రోడ్డుపై పడేసి పెద్దదిక్కు లేకుండా చేశారని చెప్పారు. కానీ నిజాయితీగా పనిచేసే నాయకుడు మరణించినప్పటికీ ప్రజల గుండెల్లో ఎప్పుడు చిరస్థాయిగా జీవించే ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ. ... మోహన్ రెడ్డి మరణం హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు లోటుగా మిగిలిపోయాయని, మోహన్ రెడ్డి బ్రతికి ఉన్న కాలంలో అనేక కార్మిక సంఘాలకు నాయకత్వం వహించి కార్మికుల సమస్యల కోసం పోరాటం చేసిన దీటైన నాయకుడు అన్నారు. ఇలాంటి నాయకున్ని ఈ ప్రాంత ప్రజలు ఎప్పుడూ మర్చిపోరని వారి యొక్క ఆశయాలను ప్రజలు ఎప్పుడూ గుర్తుంచుకొని ముందుకు తీసుకువెళ్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి కుమారుడు మల్లికార్జున్ రెడ్డి, హుస్నాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, బీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు అన్వర్ పాషా, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, బీఎస్పీ పార్టీ నాయకుడు పచ్చిమట్ల రవీందర్ గౌడ్, సీపీఐ నాయకుడు కోహెడ కొమురయ్య, సిపిఎం నాయకుడు గుగులోతు శివరాజ్, టిడిపి నాయకుడు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ బొజ్జ హరీష్, సూరంపల్లి పరశురాములు, యాస శ్రీనివాస్, మేకల వికాస్ యాదవ్, సతీష్, జీవన్, జానకి రామ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు బత్తుల రవీందర్, గిరిజన నాయకుడు భాస్కర్ నాయక్,రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

# శ్రీరామనవమి ఉత్సవాలకు పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రాజన్న క్షేత్రంలో శుక్రవారం జరిగే సీతారాముల కళ్యాణోత్సవంతో పాటు జిల్లా వ్యాప్తంగా పలు ఆలయాల్లో నిర్వహించే శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా 300 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు రాజన్న సిరిసిల్లజిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. ఈసందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం జిల్లా ఎస్పీ మహేష్ బి గితే పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి రాముల వారి కళ్యాణం సందర్భంగా వేములవాడ రాజన్న క్షేత్రానికి భారీగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని,పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని, ఇంచార్జ్ అధికారులు తమ క్రింది సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి,ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఎస్పీ గారు సూచించారు. శనివారం నిర్వహించబడనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్‌లు, ఇతర సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ రాజీ పడదగిన కేసులను గుర్తించాలని సూచించారు. అలాగే సంబంధిత కక్షిదారులకు కౌన్సెలింగ్ నిర్వహించి, పరస్పర అవగాహనతో సమస్యలను పరిష్కరించుకునేలా ప్రోత్సహిస్తూ రాజీ కుదిరే విధంగా చైతన్యం కల్పించాలని పేర్కొన్నారు. ఈసమావేశంలో డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు, సిఐ లు శ్రీనివాస్, వీరప్రసాద్, మొగిలి,ఎస్ఐ లు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ అభివృద్ధి సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలుగా గడిపే స్వప్న నియామకం



వాస్తవం : సిద్దిపేట ప్రతినిధి

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం కస్తూర్బా కాలనీకి చెందిన గడిపే స్వప్నను ఎస్సీ ఎస్టీ అభివృద్ధి సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలుగా ఎన్నికైనారు. ఎస్సీ ఎస్టీ అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడిపే రాములు నియామకం చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానంలో ప్రభుత్వ యొక్క పథకాలు ఎస్సీ ఎస్టీ వర్గాలకు అందే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. త్వరలో సిద్దిపేట జిల్లా కమిటీ వేయనున్నాము అంబేద్కర్ ఆలోచన విధానము ఆశయాలను ముందుకు తీసుకుపోవుటకు ఈ కమిటీలోపని చేయాలనుకు నేవారు ఈ క్రింది నెంబర్ ను సంప్రదించగలరు 9010068 098 నా మీద నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షురాలుగా నియమించినందుకు రాష్ట్ర కమిటీ అధ్యక్షులు గడిపే రాములు కు రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎస్సీ ఎస్టీ అభివృద్ధి సంఘాన్ని ఈ జిల్లాలో బలోపేతం చేయడానికి నా వంతు సాయ శక్తుల కృషి చేస్తానని తెలియజేస్తున్నాను.

# అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలకు సీమంతం

### గర్భిణీలకు పౌష్టికాహారంపై అవగాహన
### కౌన్సిలర్లు ఉపేందర్, బాపురాజు



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని ఆర్అండ్ఆర్ కాలనీ వేములగట్టు 9, 10వ వార్డుల అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలకు సాంప్రదాయబద్ధంగా సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన 9వ వార్డు కౌన్సిలర్ ఉపేందర్, 10వ వార్డు కౌన్సిలర్ కోట బాపురాజును అంగన్‌వాడీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ... గర్భిణీలు పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పాలు, గుడ్లు, పప్పులు, ఆకుకూరలు, పండ్లు, రాగులు, జొన్నలు వంటి ఆహారం తీసుకోవడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ఐరన్, కాల్షియం, ప్రోటీన్లు సమృద్ధిగా ఉండే ఆహారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అలాగే గర్భిణీలు సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం, వైద్యులు సూచించిన మందులు క్రమం తప్పకుండా తీసుకోవడం అవసరమని సూచించారు. జంక్ పుడ్‌కు దూరంగా ఉండి, సమతుల్య ఆహారం తీసుకోవాలని తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ సిబ్బంది గర్భిణీలకు పోషకాహారం ప్రాముఖ్యత, పరిశుభ్రత, మానసిక ప్రశాంతతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఎం నాగమణి, కె రపద్మాం. పి భాగ్యలక్ష్మి, ఏఎన్ఎం స్వప్న, ఆశలు బి రుపా, ఎన్ సాంద్రర్య, గర్భిణీలు, అంగన్‌వాడీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రాణం తీస్తాం...పైకి పంపుతాం జాగ్రత్త

### రాంనగర్,అబ్రహం నగర్‌లో ఇనుప విద్యుత్ స్తంభాల చిత్రాలు
### ఇండ్ల మధ్యలో యమపాశాలుగా మారిన ఇనుప స్తంభాలు

వాస్తవం : మందమర్రి

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని యాపల్ ఏరియా లో ని.. 22 వార్డు రామ్ నగర్ ,అబ్రహం నగర్ ప్రాంతం లోనే.. చిన్న-చిన్న ఇరుకైన వీధులు ఏర్పాటు చేసుకొని, పక్క-పక్కనే రేకుల షెడ్ల ఇండ్లు నిర్మించుకుని ,ఇప్పటికీ అదే తరహాలో జీవనం కొనసాగిస్తున్నారు. ఆనాటి పరిస్థితులను బట్టి, ఆ ప్రాంతంలో నివసిస్తున్న నివాసాలకు, నాటి సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వ అధికారులు అక్కడి కుటుంబాలకు విద్యుత్తు వెలుగులను అందించే నిమిత్తం. 30 ఏళ్ల క్రితం ఇనుప విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. కానీ .. అవి నేడు ప్రమాదంగా మారి, పసిపిల్లల ప్రాణాలు తీసే యమపాశాలుగా మారాయి. ఈ ఇనుప స్తంభాలు నేడు తుప్పుబట్టిపోయి ఉన్నాయి. ఏ క్షణమైనా.. ఈ ఇనుప స్తంభాలు విరిగి ఇండ్ల పైన పడటం ఖాయం. కాలనీలో నివసిస్తున్న ప్రజలు, ఏ క్షణం ప్రమాదం సంభవిస్తుందో.. ఏ క్షణం పిల్లలు ఈ స్తంభా నికి తాకి మృత్యువాత పడతారో.. అని భయబ్రాంతులకు గురవుతున్నారు. వర్షం కురిసినప్పుడు కరెంట్ షాక్ వస్తుందని భయం గుప్పెట్లో ఇక్కడి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా.. కరెంటు అధికారులు, మున్సిపాలిటీ సిబ్బంది వెంటనే చర్యలు తీసుకుని, ఈ ప్రమాదంగా మారిన ఇనుప స్తంభా లను తొలగించి. ఆ స్థానంలో సిమెంటు స్తంభాలను వెంటనే బిగించి, పొనప్రాయ స్థితిలో ఉన్న పట్టణ ప్రజలను కాపాడాలని ప్రాధేయ పడుతున్నారు.



# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నాటక ప్రదర్శన

### నాటక రంగ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి
### రాష్ట్ర ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్
### కళా తపస్వి యెల్ల పోశెట్టి

వాస్తవం : వేములవాడ రూరల్

వేములవాడ పట్టణంలోని పద్మశాలి సంఘం మార్కండేయ నగర్ లో రెండు రోజులపాటు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి నాట్య కళా మండలి వేములవాడ మండలంలోని గుండన్నపల్లి, వేములవాడ కళాకారులచే నాటకము ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరం విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి, మాజీ కౌన్సిలర్ గూడూరు మధు, ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కో-ఆర్డినేటర్ బొడ్డు రాములు,జిల్లా సాంస్కృతిక కళా సంస్థల అధ్యక్షులు సావనపల్లి శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల అధ్యక్షులు వారాల దేవయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి రాజేశం గౌడ్, నాట్య కళామండలి నిర్వాహకులందరు.కలిసి జ్యోతి వెలిగించి నాటక ప్రదర్శనను ప్రారంభించారు.అనంతరం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి మాట్లాడుతూ ....గత 32 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం నాటక కళా మండలి ఆధ్వర్యంలో ప్రదర్శన కార్యక్రమం క్రమం తప్పకుండా నిర్వహించడం చాలా సంతోషమని, నాటకరంగ కళాకారులను తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆదుకొని కళాకారులకు జీవనోపాధి కల్పించాలని, ప్రాచీన కళలు కనుమరుగు కాకుండా చూడాలని కోరారు. కళాకారులను అభినందించారు.







# విద్యార్థుల గొంతు నొక్కివేతపై ఆగ్రహం



### చలో అసెంబ్లీ పిలుపుపై
### ఎస్ఎఫ్ఐ నాయకుల అరెస్టులు
### సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలు తప్పవు
### కోనేరు ప్రవీణ్ కుమార్

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని ఎస్ఎఫ్ఐ నాయకులు మండిపడ్డారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) గజ్వేల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి కోనేరు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మార్చి 25న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, మెస్, కాస్మోటిక్ ఛార్జీలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీకి పిలుపునిచ్చామని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎస్ఎఫ్ఐ నాయకులపై ప్రభుత్వం నిర్బంధం ప్రయోగించి ఎక్కడికక్కడ అరెస్టులు చేయించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నించే గొంతులను అణచివేయాలనే ప్రభుత్వ వైఖరిని వెంటనే మార్చుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకురాలు నందిని, భవ్య, శృతి, అఖిల, నాయకులు నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని ఒకే కమిషనరేట్ పరిధిలో ఉంచాలి



### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

వాస్తవం : రాజేంద్రనగర్

జిహెచ్ఎంసి పునర్వ్యవస్థీకరణలో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని మూడు కమిషనరేట్లలో విభజించడంపై ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. గురువారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో భాగంగా ఆయన ఈ అంశాన్ని సభలో ప్రస్తావించారు. ఒక నియోజకవర్గాన్ని మూడు కమిషనరేట్లలో విభజించడం ద్వారా ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని సభ దృష్టికి తీసుకువెళ్లారు. నియోజకవర్గ ప్రజలను, మమ్మల్ని సంప్రదించకుండా ఈ నిర్ణయం తీసుకోవడం విస్మయం కలిగించిందన్నారు. ఈ విభజనతో పాలనాపరమైన ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. అభివృద్ధి పనులకు అడ్డంకి గా మారి పోలీస్ యంత్రాంగం మధ్య సమన్వయం లోపిస్తుందని పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని సైబరాబాద్ లేదా ఫ్యూచర్ సిటీ పరిధిలోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విభజనను సరిదిద్ది పరిపాలనను క్రమబద్ధీకరించడం ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేయచ్చని సభాముఖంగా తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

వాస్తవం చిగురుమామిడి

విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని గ్రామ సర్పంచ్ సన్నీల కవిత అన్నారు.గురువారం గాగిరెడ్డిపల్లె గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలతో పాటు అంగన్వాడి కేంద్రాన్ని సర్పంచ్ సన్నిల్ల కవితతో పాటు వార్డు సభ్యులు సందర్శించారు.పాఠశాల లో విద్యార్థుల సంఖ్య,విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.మధ్యాహ్నం భోజనం పరిశీలించారు.అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు, గర్భిణీలకు అందిస్తున్న పౌష్టికాహారం,సంబంధిత సరుకుల పంపిణీ వివరాలు అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని రాబోయే విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు.ప్రయివేట్ పాఠశాలకు విద్యార్థులను పంపించే వారి తల్లిదండ్రులతో మాట్లాడి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోనే వారిని చేర్పించే విధంగా అవగాహన కల్పిస్తామని అన్నారు.నాణ్యమైన విద్య,యూనిఫామ్,పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్ వంటి సామాగ్రి విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం అందిస్తుందని గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రహించాలన్నారు.గ్రామంలోకి వచ్చే వివిధ పట్టణాలలోని ప్రయివేటు పాఠశాలల బస్సులను గ్రామ పంచాయతీలో ఏకగ్రీవ తీర్మానం చేసి బంధు చేయిస్తామన్నారు.గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సంఖ్య పెంచడానికి కృషి చేస్తామన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు.గ్రామ పాలక వర్గ సభ్యులు ప్రతి ఒక్కరు ఒక్కొక్కరికి ఐదు గురు చొప్పున విద్యార్థులను పాఠశాలలో చేర్పించాలని కోరారు.పాఠశాల విద్య కమిటీ చైర్మన్ పాఠశాలను ఎప్పటికప్పుడు





సందర్శించి విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా వారి వెంట ఉప సర్పంచ్ నరేందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు నరసింహ స్వామి,వార్డు సభ్యులు వెంకటేశం గౌడ్,మంద శ్రీనివాస్,కూన సురేష్,మాజీ సర్పంచ్ సన్నీల్ల వెంకటేష్,ఉపాధ్యాయులు రవీందర్,ప్రేమలత, అనిత,కుమారి, అనురాధ,అంగన్వాడి టీచర్ పద్మ ఆయా రమ, దిలీప్ రమ తదితరులున్నారు.

# మందమర్రి మున్సిపాలిటీలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ



## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

వాస్తవం : మందమర్రి

మంచిర్యాల జిల్లా మందమర్రి మున్సిపాలిటీలో గురువారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పరిశుభ్రత పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని యాపల్ ఏరియాలో నిర్వహిస్తున్న పరిశుభ్రత కార్యక్రమాలను తనిఖీ చేసి, పనుల పురోగతిపై అధికారులకు సూచనలు ఇచ్చారు.అలాగే చత్లాపూర్‌లో ఉన్న డంపింగ్ యార్డును అకస్మికంగా తనిఖీ చేసి, అక్కడి పరిస్థితులను సమీక్షించారు. చెత్త నిర్వహణ విధానాలను మెరుగుపరచాలని సంబంధిత మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు ను ఆదేశించారు. అదేవిధంగా..ఇంటి పన్నుల వసూళ్ల పురోగతిపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకుని, వసూళ్లను మరింత వేగవంతం చేయాలని కమిషనర్ ని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో.. ముఖ్య అతిథులుగా మండల రెవెన్యూ అధికారి పి సతీష్ కుమార్, మున్సిపాలిటీ రెవెన్యూ అధికారి పి. కృష్ణప్రసాద్ , ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్, ఈ. వసంత్ , ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ , ఎం. గోపికృష్ణ తదితర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు

## ఎమ్మెల్యే హరీష్ రావు

వాస్తవం: సిద్దిపేట ప్రతినిధి

నదులు, సముద్రాలు, పర్వతాలు ఉన్నన్ని రోజులు రామాయణం, శ్రీరాముడు ఉంటాడు... కెసిఆర్ నాయకత్వంలో కాళేశ్వరం ప్రాజెక్టు, చేసిన పనులు తెలంగాణ రాష్ట్రం ఉన్నన్ని రోజులు ఉంటాయి..సమాజం పై బాధ్యత తో ఎలా ఉండాలో ఆచరించి చూపిన ఆదర్శనీయుడు శ్రీరామ చంద్రుడు....హక్కుల కంటే బాధ్యత గొప్పదన్నది రామతత్వం! కష్టంలో కలిసి నడవాలన్నది సీతాతత్వం..గులాబీ జెండా నె తెలంగాణ కు శ్రీరామ రక్ష..జిల్లా ప్రజలకి శ్రీ రామనవమి పర్వదిన శుభాకాంక్షలు..శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శ్రీ రామ నవమి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు... సమాజం పై బాధ్యత తో ఎలా ఉండాలో ఆచరించి చూపిన ఆదర్శనీయుడు శ్రీరామ చంద్రుడని " హ



క్కుల కంటే బాధ్యత గొప్పదన్నది రామతత్వం! కష్టంలో కలిసి నడవాలన్నది సీతాతత్వం.. " శ్రీరాముడు కష్టాల్లో మనో నిబ్బరం కోల్పోకుండా ముందుకు సాగి విజయం సాధించారు అని.. శ్రీరామున్ని ఆదర్శంగా ప్రతి ఒక్కరు తీసుకోవాలి.





జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్ల సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్ల హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

# కిష్టాపూర్ గ్రామములో గ్రామ సభ



వాస్తవం : బీర్కూర్

కిష్టాపూర్ గ్రామంలో ఈరోజు ఉదయం 10:30గంటలకు సర్పంచ్ శ్రీమతి బాన్సాడ మణెవ్వా గారి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఇట్టి గ్రామసభ లో ఉప సర్పంచ్ కృష్ణ, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు యువకులు గ్రామ ప్రజలు పాల్గొని ఈ క్రింది అంశాల గురించి చర్చించడం జరిగింది.గ్రామ పంచాయతీ ఆదాయ వ్యయాలను చదివి వినిపించడం జరిగింది.గత 3 నెలల్లో చేపట్టిన పనులు గురించి గ్రామసభలో వివరించడం జరిగింది. NREGS నిధుల ద్వారా గ్రామంలోని కొత్త కాలనీలో 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్ నిర్మించడం.గ్రామంలో వీధినల్లాలు ఏర్పాటు చేయడం. మినీ ట్యాంకుల వద్ద ప్లాట్ఫార్మ్ నిర్మించడం. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం.గ్రామంలో కుక్కలు మరియు పందులు తిరగకుండా చర్యలు తీసుకోవడం.

# ఆకాండ హరినమ సప్త 7వ రోజు గత పూజ



వాస్తవం : బీర్కూర్

కిష్టాపూర్ గ్రామములో 7రోజుల నుండి సప్త నిర్వహిచడం జరిగింది 6వ రోజు గత పూజ ఉండడం వలన గ్రామములో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది ఇందులో రాములు మహారాజ్ గోపాల్ నాందేవ్ తదితరులు ఉన్నారు.

# కార్మికుల రుణమాఫీ మిగిలిపోయిన వారికి రుణమాఫీకి వినతిపత్రం అందచేత




వాస్తవం : మోత్కూర్

చేనేత కార్మికుల రుణమాఫీ మిగిలిపోయిన చేనేత కార్మికుల కువెంటనే రుణమాఫీచేయాలని గురువారం రోజున మాజీ ఎంపీ కామ్రేడ్ ధర్మభిక్షం గౌడ్ విగ్రహావిష్కరణకు వచ్చిన టువంటి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కి తెలంగాణ రాష్ట్ర చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాసి కంటి లక్ష్మీ నరసయ్య తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం చేనేత విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోచం కన్నయ్య లు కలిసి వినతి పత్రం అందజేసినారు ఈ సందర్భంగా పాసి కంటి లక్ష్మీనరసయ్య మాట్లాడుతూమన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నుండి చేనేత కార్మికులకు వ్యక్తిగత రుణాలు మాఫీ చేసినారు కానీ యాదాద్రి భువనగిరి జిల్లాలో మాఫీ లిస్టులో రానివారు మిగిలిన వారు దాదాపు 60 మంది ఉన్నారు వీరికి డిస్ట్రిక్ లీగల్ కమిటీ (డి ఎల్ సి ) పెట్టించి అర్హులైన వారికి రుణ మాఫీ చేయించగలరని ఈ సందర్భంగా తెలియజేసినారు ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు జల్ది రాములు పెండెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సాగునీరు సక్రమంగా అందేలా

# ఎస్సారెస్పీ కాల్వకు మరమ్మతులు

### ఈ శుభ కార్యక్రమానికి సర్పంచ్ రవికుమార్ నాయక్‌కు అభినందనలు తెలిపిన గ్రామ ప్రజలు, రైతులు



వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గం గ్రామంలోని ప్రధాన ఎస్ ఆర్ ఎస్ పి కాలువ గత కొద్ది నెలలుగా కాలువకు గండి పడి పక్కన ఉన్నటువంటి ఇండ్లలోకి నీరు చేరడం, ఇలా నీరు వృధా పోవడం వల్ల దిగువన పంట సాగు చేసుకునే రైతులకు సరైన నీరందక రైతుల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆంగోతి రవికుమార్ నాయక్ మాట్లాడుతూ ఎస్ ఆర్ ఎస్ పి ప్రధాన కాలువ నుండి వెళ్లే నీటి వలన దిగువన పంట సాగు చేసుకునే అటువంటి రైతులు ఎంతో మంది ఉన్నారు. గత కొద్ది నెలలుగా ఆ ప్రధాన కాలువకు గండిపడి కాలువను అంటుకొని ఉన్నటువంటి ఇండ్లలోకి వరద నీరు రావడం, అలాగే ఇలా నీరు వృధా పోవడం వల్ల దిగువన రైతులకు నీరు అందకపోవడంతో పంట పొలాలు పండించుకోవడం చాలా ఇబ్బందులకు గురవుతున్నారని గ్రహించిన గ్రామ సర్పంచ్ ఆంగోత్ రవికుమార్ నాయక్ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి గ్రామ సర్పంచ్ ఆంగోత్ రవికుమార్ నాయక్ తానే దగ్గరుండి కాలువపై ఉన్న మొక్కలను తొలగించి, కాలువకు గండి పడిన గండిని కాంక్రీట్ తో మూసి వేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ ఆంగోత్ రవికుమార్ నాయక్ తెలిపారు. ఈ శుభ కార్యక్రమానికి కంకణం కట్టినటువంటి గ్రామ సర్పంచ్ అంగోతు రవికుమార్ నాయక్ కు గ్రామ ప్రజలు, గ్రామ రైతులు అభినందనలు తెలిపారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

### జిల్లా ప్రోగ్రాం అధికారి సుప్రజ



వాస్తవం : దౌల్తాబాద్

మార్చి 26.గర్భిణీలు, బాలింతలు సమతుల్యమైన పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా మాత్రమే ఆరోగ్యవంతంగా ఉండగలరని జిల్లా ప్రోగ్రాం అధికారి సుప్రజ పేర్కొన్నారు. బుధవారం రాత్రి రాయపోల్ మండల కేంద్రంలో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా రిలయన్స్ ఫౌండేషన్, క్రై ఆర్గనైజేషన్, మాత శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అంగన్వాడి సేవలపై కళాజాత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అవసరమైన పౌష్టికాహారం అందజేస్తోందని తెలిపారు. తల్లి ఆరోగ్యం బాగుంటేనే శిశువు ఆరోగ్యంగా పెరుగుతారని, అందుకే గర్భిణీలు తప్పనిసరిగా సమయానికి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. బాలింతలు కూడా శిశువుకు తగినంత పాలు అందించేందుకు తమ ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల సమగ్ర అభివృద్ధికి కీలకంగా నిలుస్తున్నాయని, చిన్న వయస్సులోనే పిల్లలో పాఠశాలకు వెళ్లే అలవాటును పెంపొందిస్తున్నాయని తెలిపారు. ఆటలు, పాటలు, బొమ్మల ద్వారా పిల్లలో నేర్చుకునే ఆసక్తిని పెంచేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.పిల్లలో శారీరక, మానసిక వికాసం సమతుల్యంగా ఉండేలా అంగన్వాడీ టీచర్లు కృషి చేస్తున్నారని చెప్పారు.ప్రతి నెల పిల్లల బరువును తూకం వేస్తూ వారి ఎదుగుదలపై నిఘా ఉంచుతున్నామని, పోషకాహార లోపాలు ఉంటే తల్లిదండ్రులకు సూచనలు ఇస్తూ అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల ఆహారంపై జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముందు కళాకారులు అంగన్వాడీ కేంద్రాల ప్రాముఖ్యత, ఉచిత విద్య, బాలల హక్కులపై నృత్యాలు, జానపద గేయాలు, నాటికల రూపంలో సందేశాలు అందించి గ్రామ ప్రజల్లో చైతన్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ షబానా, గ్రామ సర్పంచ్ మాసంపల్లి రాజు, బ్లాక్ కోఆర్డినేటర్ భాస్కర్, సౌత్ ఎవల్యూషన్ హెడ్ భవ్య, సీఆర్పీలు సుమతి,అంజలి,అంగన్వాడీ టీచర్లు ఆగమ్మ, రేఖ,పద్మ,సంతోష, రాధ, గ్రామ పెద్దలు, మహిళలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరు మండలాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలి



వాస్తవం : మోత్కూర్

మోత్కూరు మండలాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని బిసి రిజర్వేషన్ సాధన సమితి (బి.ఆర్.ఎస్.ఎస్). రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఈ మేరకు మోత్కూరుకు వచ్చిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అత్యంత వెనుకబడిన మోత్కూరు అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉందన్నారు. మోత్కూరు నియోజకవర్గంగా లేకపోవడం వల్ల విద్యా వైద్య రవాణామార్గంగా ఇక్కడ ప్రజలు నోచుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఆత్మకూరు (ఎం), గుండాల, అడ్డగూడూరు, మోటకొండూర్ మండలాల కలిపి మోత్కూరును నియోజకవర్గ ఏర్పడితే ఆయా మండలాల ప్రజలకు మంచి సౌకర్యం ఉందన్నారు.ఈ 5 మండలాలలో 90 గ్రామపంచాయతీలు 68 రెవెన్యూ గ్రామాలను ఉన్నాయని ఆయన దృష్టికి తెచ్చారు. నాడు రామన్నపేట, నేడు తుంగతుర్తి నియోజకవర్గంలో పెద్ద మండలమైన మోత్కూరు పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా ఉందన్నారు. మోత్కూరు నియోజవర్గం ఏర్పాటుకు శాసనమండలిలో ప్రస్తావించాలని ఎమ్మెల్సీ సత్యం ను కోరగా ఆయన హామీ ఇచ్చిన ట్లు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, స్థానిక నాయకులు ఎడ్ల నరేష్, అన్నెపు భాస్కర్ ఎడ్ల పక్కిర్రు తదితరులు పాల్గొన్నారు.